కానిస్టేబుల్ ప్రదీప్ కుటుంబానికి ఆర్థిక సాయం

నాగోలు: ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రదీప్ గత నెలలో అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ అధికారులు, సిబ్బంది కలిసి ప్రదీప్ కుటుంబానికి తమ వంతు సహాయం అందించారు. అందరి నుంచి సేకరించిన రూ.4.50 లక్షల చెక్కు శుక్రవారం ఎల్‌బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, సిబ్బంది ప్రదీప్ భార్య నల్ల సైదమ్మకు అందజేశారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

మలక్‌పేట: రక్తదానం చేయడం వలన మరొకరి నిండుప్రాణాలు కాపాడిన వారవుతారని కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మూసారంబాగ్ శాలివాహననగర్‌లోని శాలివాహన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆస్పత్రిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి రక్తదానం చేశారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి తగు సలహాలు, సూచనలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ నేతలు సామ రంగారెడ్డి, ఎలిమినేటి జంగారెడ్డి, దాసరి జయప్రకాశ్, శ్రీధర్‌రెడ్డి, డాక్టర్లు కౌశిల్‌రెడ్డి, సుకేష్, డైరెక్టర్ ఇందిరా, భూలోకరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండపాలకు సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

– చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ మురారి

చాదర్‌ఘాట్: గణేష్ మండప నిర్వాహకులు పోలీసులకు సహకరిస్తూ గణేష్ చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకోవాలని చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ మురారి కోరారు. శుక్రవారం ఠాణాలో ఆయన మాట్లాడుతూ... ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదని తెలిపారు. రాత్రి 11గంటల తర్వాత ఎలాంటి మ్యూజిక్ పెట్టొద్దని కోరారు. మండపం ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. నిమజ్జనానికి ఎప్పుడు వెళ్లేది.. రూట్‌మ్యాప్ కూడా పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలని కోరారు.

చైతన్యనగర్ నూతన కార్యవర్గం

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం కాలనీలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు జిట్టా సంజీవారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పున్న యాదయ్య, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి, వినోద్, కార్యదర్శులుగా చంద్రశేఖర్‌రెడ్డి, శివరాజ్, సాంస్కృతిక కార్యదర్శిగా భూపాల్‌రెడ్డి, సలహాదారులుగా జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్‌గా కిరణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికయ్యారు.

లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివి

చంపాపేట: అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన బీజేపీ నాయకలు పీటం లక్ష్మీనారాయణ బీజేపీకి చేసిన సేవలు మరువలేనివని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర బీజేవైఎం ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు సిల్వేరి అనిల్‌కుమార్‌తో కలసి ఉదయ్‌నగర్ కాలనీలోని మృతుడు లక్ష్మీనారాయణ ఇంటికి చేరి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మధుకర్‌రెడ్డి, పవన్‌కుమార్, సాయి, పాశం శ్రీశైలం, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

వనస్థలిపురం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ వనస్థలిపురం ఆధ్వర్యంలో శుక్రవారం వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రి, బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. పిల్లల భవిష్యత్ దృష్ట్యా ప్రత్యేకంగా టైమ్ మేనేజ్‌మెంట్, మెమరీ టెక్నిక్స్, స్టడీ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ వంటి శిక్షణా కార్యక్రమాలను క్లబ్ తరఫున ఉచితంగా అందజేస్తామని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.జే.ఎస్.నందకిశోర్, పి.రవిందర్‌రెడ్డి, నరసింహులు, నీరజ్, దూరయ్య, మల్లికార్జున్, వరప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు దుర్గలత పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యులు ముందుంటారు

నాగోలు: ఆర్యవైశ్యులు సమాజ అభివృద్ధిలో ఎప్పుడు ముందుంటారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శుక్రవారం నాగోలులో నూతనంగా ఏర్పాటు చేసిన జై వాసవీ అన్నపూర్ణ ఆర్య వైశ్య సంఘం కార్యాలయాన్ని ఉప్పల శ్రీనివాస్‌గుప్త ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ ప్రాంతంలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.


జాతీయ జెండాతో యువకులు


రాజప్ప ఎన్‌క్లేవ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

త్రివర్ణ శోభితం..!

- ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- వాడవాడలా జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఎల్‌బీనగర్/మలక్‌పేట జోన్ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఏ వీధి చూసినా.. ఏ ఇంటి మిద్దె చూసినా మువ్వెన్నెల జెండా రెపరెపలాడుతూ కనిపించింది. పాఠశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల ప్రాంగణాలు త్రివర్ణ తోరణాలతో కళకళలాడాయి. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన మహనీయులు, అమరులకు నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వక్తలు కోరారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. – ఎల్‌బీనగర్/మలక్‌పేట జోన్ బృందం


భారతమాత వేషధారణలో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థిని


భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


మలక్‌పేట మార్కెట్‌లో జెండా ఎగురవేసిన ఎస్‌జీఎస్. చైర్‌పర్సన్


ఓల్డ్‌మలక్‌పేటలో వేడుకల్లో పాల్గొన్న కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి


శుభోదయకాలనీలో.. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


శ్రీసహదేవ్‌సింగ్‌నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


మలక్‌పేటలో.. కాంగ్రెస్ ఇన్‌చార్జి షేక్ అక్బర్


మన్సూరాబాద్ చౌరస్తాలో.. కార్పొరేటర్ కొప్పుల


ఆర్‌కేపురంలోని నారాయణ స్కూల్లో...


దిల్‌సుఖ్‌నగర్‌లో.. నోబుల్ డిగ్రీ, పీజీ కాలేజ్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి


మూసారంబాగ్‌లో.. కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి


అక్బర్‌బాగ్‌లో.. బీజేపీ సీనియర్ నేత వంజరి వినోద్


ప్రొఫెసర్స్ కాలనీ సెయింట్ జేవీయర్స్ హైస్కూల్లో..


సెవన్ హిల్స్ కాలనీలో..


చంపాపేట చౌరస్తాలో బీజేపీ నాయకలు....


పిరమిడ్ నమూనాలో విన్యాసాలు చేస్తూ..


జెండాకు వందనం చేస్తున్న మిద్దెల జితేందర్


రాంచందర్‌రావుతో స్థానిక బీజేపీ నాయకులు


ఎల్‌బీనగర్‌లో.. టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి


బాల్‌రెడ్డినగర్‌కాలనీలో.. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి


గడ్డిఅన్నారంలో... మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్


సెవెన్‌హిల్స్‌కాలనీలో జెండాను ఆవిష్కరించిన కాలనీవాసులు


ఎల్‌బీనగర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో..


చైతన్యపురి కాలనీలోని చైతన్య హైస్కూల్‌లో..


చైతన్యపురి కార్పొరేటర్ రంగానర్సింహగుప్తా


ద్వారకాపురి కాలనీలో సీనియర్ సిటిజన్స్


దిల్‌సుఖ్‌నగర్‌లో... మల్‌రెడ్డి రాంరెడ్డి


భాగ్య ఎన్‌క్లేవ్‌లో జెండాకు వందనం చేస్తున్న స్థానికులు


హయత్‌నగర్‌లో వివిధ వేషధారణలో చిన్నారులు


ఎస్కేడినగర్ కమ్యూనిటీహాల్‌లో.. బీఆర్‌ఎస్ నేత అరవిందరెడ్డి


సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో... కార్పొరేటర్ లచ్చిరెడ్డి


నాగోలులో.. కార్పొరేటర్ చింతల అరుణ


మోహన్‌నగర్ చౌరస్తాలో...కార్పొరేటర్ పవన్


వనస్థలిపురంలో... కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి


చంపాపేటలో... కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి


వనస్థలిపురం లక్ష్మీగణపతి ఆలయం వద్ద...

యువత రక్తదానం చేయడం అభినందనీయం



సైదాబాద్: యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని స్వాభిమాన్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వినయ్‌కిషోర్ యాదవ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం సైదాబాద్‌లో స్వాభిమాన్ పరిషత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వినయ్‌కిషోర్ యాదవ్ మాట్లాడుతూ... రక్తదానం వలన అవసరంలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టుకోవచ్చని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేళ సమరయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ యువత మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణాయాదవ్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, కోట్ల శ్రీనివాస్, సహదేవ్ యాదవ్, సామ స్వప్నా సుందర్‌రెడ్డి, వీరేంద్రబాబు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

మన్సూరాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి 38వ జయంతి వేడుకలు ఎల్‌బీనగర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాచం సత్యనారాయణ హాజరై ఎల్‌బీనగర్‌లోని శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

